# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 211 | ఆదివారం 22-12-2024 | పేజీలు : 8 | వెల-6






## ఓట్లు వేయని వాళ్ల కోసం కూడా పనిచేస్తాం

**అల్లూరి జిల్లాలో పవన్ పర్యటన**

**బల్లగరువులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఓట్ల కోసం తాము పనిచేయడంలేదని స్పష్టీకరణ**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా బల్లగరువులో పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నందుకు తాను ప్రజలకు ఏదైనా చేయగలుగుతున్నాను అంటే అందుకు కారణం ప్రజలు ఓట్లేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడమేనని అన్నారు. అధికారంలో ఉండడం వల్లే ప్రజలకు మేలు చేయగలుగుతున్నానని వివరించారు. ఒకటి కాదు, రెండు కాదు... 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు.

"ఇందాక పాత్రికేయ సోదరులు అడుగుతున్నారు.... ఈ పార్లమెంటు స్థానం మీ కూటమికి దక్కలేదు కదా అన్నారు. వాళ్లకి నేను ఒకటే చెప్పాను... మాకు ఓట్లు వేయని ప్రజల కోసం కూడా మేం పనిచేస్తాం... మేం ఓట్ల కోసం ఇలా చేయడం లేదు... ప్రజా సంక్షేమమే మాకు ముఖ్యం. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.105 కోట్లు ఖర్చు పెడితే లబ్ధి పొందేది 4,500 మంది గిరిజనులు మాత్రమే... పైగా వాళ్లు మాకు ఓట్లు కూడా వేయలేదు... అభివృద్ధే మాకు ముఖ్యం అని చెప్పడానికి ఇదే నిదర్శనం" అని స్పష్టం చేశారు.



## బస్సు ఎక్కితే నో టికెట్

**మహిళలకు ఉచిత బస్సు పథకంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు**

**ముగ్గురు మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు**

**రవాణా, మహిళా-శిశు సంక్షేమ, హోం శాఖల మంత్రులు సభ్యులుగా సబ్ కమిటీ**

### ఉచిత బస్సు పథకం... ఏపీ సర్కార్ కీలక నిర్ణయం!

ఏపీ ఎన్నికల సమయంలో ఎన్‌డీఏ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఒకటి. దాంతో ఈ స్కీమ్ అమలు ఎప్పుడెప్పుడా అని మహిళలు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర సర్కార్ కీలక నిర?యం తీసుకుంది.

ఈ పథకం అమలు తీరుతెన్నుల పరిశీలనకై ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ముగ్గురు మంత్రులతో ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. రవాణా, మహిళా-శిశు సంక్షేమ, హోం శాఖల మంత్రులు ఇందులో సభ్యులుగా ఉంటారని తెలిపింది.

ఇతర రాష్ట్రాల్లో ఈ పథకం ఎలా అమలు అవుతోంది, అక్కడి విధివిధానాలు, ఏపీలో ఎలా అమలు చేస్తే బాగుంటుంది తదితర విషయాలపై మంత్రుల కమిటీ వీలైనంత త్వరగా నివేదికను, సూచనలను ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది. సబ్ కమిటీ నివేదిక ఆధారంగా ఏపీలో ఈ పథకం అమలు కానుంది.

## కువైట్ కు బయల్దేరిన ప్రధాని మోదీ

**43 ఏళ్ల తర్వాత తొలిసారి కువైట్ లో పర్యటిస్తున్న భారత ప్రధాని**

**1981లో కువైట్ లో పర్యటించిన ఇందిరాగాంధీ**

**కువైట్ రాజుతో పలు అంశాలపై చర్చలు జరపనున్న మోదీ**





భారత ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ కు బయల్దేరారు. కువైట్ లో ఆయన రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. భారత ప్రధాని కువైట్ లో పర్యటించనుండటం 43 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. దీంతో, మోదీ పర్యటనకు ప్రాధాన్యత నెలకొంది.

1981లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కువైట్ లో పర్యటించారు. 2009లో నాటి ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ ఆ దేశంలో పర్యటించారు.

కువైట్ పర్యటనలో ఆ దేశ రాజు అమీర్ షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబ్బర్ అల్ సభాతో మోదీ సమావేశమవుతారు. ఈ సందరరేగా ఇరు దేశాల మధ్య బంధం మరింత బలోపేతమయ్యే దిశగా ఇరువురు చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సహకారం, సంస్కృతి తదితర అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. కువైట్ లో నివసిస్తున్న భారతీయులతో కూడా మోదీ సమావేశం కానున్నారు. వారిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

## శ్రీకాకుళంలో నీటమునిగిన వరిపంట

- వాయుగుండం ప్రభావంతో వర్షాలు
- నీట మునిగిన పంట పొలాలు
- పంటను కాపాడుకునేందుకు రైతుల పాట్లు




### భారీ వర్షాలపై చంద్రబాబు సమీక్ష..

**అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు**

**సీఎంఓ అధికారులతో చంద్రబాబు సమీక్ష**

**అన్ని స్థాయిల్లోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**




అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా ఉంది. ఈ నేపథ్యంలో భారీ వర్షాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఓ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లాల్లో పరిస్థితులను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, అధికారులు తీసుకుంటున్న చర్యలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. స్కూళ్లకు సెలవు ప్రకటించినట్టు తెలిపారు. ఈ సందరరేగా చంద్రబాబు మాట్లాడుతూ... ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని... వర్షాల అనంతరం పంట నష్టం వివరాలను సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## రాజీవ్ రహదారికి రైతుబంధా

**క్రషర్లు, రియల్ ఎస్టేట్ భూములకూ ఇచ్చిండ్రు**

- నకిలీ పట్టాలతోనూ బీఆర్ఎస్ వాళ్లకు రైతుబంధు
- రూ. 22,606 కోట్లు అనర్హులకు అప్పనంగా చేరాయ్
- మేం ఇచ్చినట్టే ఇవ్వాలని కేటీఆర్ అంటుండు
- మీరు ఇచ్చినట్టు ఇస్తే మేం ప్రతిపక్షంలో ఉంటం
- కేసీఆర్ ఘనకార్యం చేసిండు కాబట్టే సభకు వస్తలే



## అల్లు అర్జున్ పై రేవంత్ రెడ్డి ఫైర్

**మహిళ మృతి చెందినా అల్లు అర్జున్ థియేటర్ నుంచి వెళ్లలేదన్న రేవంత్**

**అల్లు అర్జున్ ను డీసీపీ బలవంతంగా కారు ఎక్కించారని వెల్లడి**

**బయటకు వచ్చిన తర్వాత కూడా కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపారని ఆగ్రహం**




సినీ హీరో అల్లు అర్జున్ పై శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. అల్లు అర్జున్ మనిషేనా అని ప్రశ్నించిన రేవంత్... ప్రపంచంలో ఇలాంటి మనుషులు కూడా ఉంటారా?

# ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవము

**-ఒత్తిడి నుండి విముక్తి కోసం**

**ధ్యానం ఎంతో అవసరం**

**-ధ్యానం తో సంపూర? ఆరోగ్యం**

**-అరవిందరాణి**



**-సుజలమ్మా**

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 21. పల్లె వెలుగు ):**అధిక ఒత్తిడిని గురవుతున్నారని, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ధ్యానం ఎంతో మేలు చేస్తుందని,అరవింద రాణి సుజలమ్మ లు తెలీపారు శనివారం క్రాంతి నగర్ లో ఉన్న రామచంద్ర మిషన్ హార్టఫుల్ నెస్ కేంద్రం లో ప్రపంచ యోగ దినోత్సవ ము ను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ద ృఢత్వానికి సహకరిస్తుందని, రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించే ధ్యానం ప్రాధాన్యమన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని తమ జీవితంలో భాగం చేసుకోవాలని, ప్రతిరోజు కనీసం 20 నిమిషాలు ధ్యానం చేయడం మన ఆరోగ్యానికి, మానసిక శాంతికి ఎంతో అవసరమన్నారు.ఆర్ట్ అఫ్ లివింగ్ శిక్షకులు అరవింద రాణి గారు అందరి చేత ధ్యానం చేయించి, ధ్యానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో నందిపైపులఎండీ సుజలా.. అరవింద రాణి.. పార్వతమ్మ గారు.. పాల్గొన్నారు.ప్రపంచ ధ్యాన దినోత్సవం డిసెంబర్ 21న ప్రపంచ ఐక్యరాజ్యసమితి ప్రకటించడం జరిగినది... ఈ కార్యక్రమం లో.. 200 మంది.. ప్రముఖులు.. యోగ గురువులు పాల్గొని ధ్యానం చేసారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవపు వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 21. పల్లె వెలుగు✓ ):**నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో డిసెంబర్ 21వ తేదీన అనగా శనివారం ముందస్తుగా జాతీయ గణిత దినోత్సవమును ఘనంగా జరుపుకోవాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ సార్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత,అపుస్మా కి ట్రెజరరీ మరియు క ృష? పబ్లిక్ స్కూల్ కొత్తపల్లి కరస్పాండెంట్ గా గత 25 సంవత్సరాలుగా తక్కువ ఫీజులతో పిల్లలకు విద్యను అందిస్తున్న వ్యక్తి గంధం. వెంకటరమణయ్య గౌడ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రసిద్ధి చెందిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన అపర మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఈరోడ్ లో జన్మించారు కఠిన పేదరికం అనుభవించిన ఆయన ఏనాడు లెక్కల్ని మాత్రం వదల్లేదు ప్రతిక్షణం వాటిని ఆలోచిస్తూ వాటిని చేయిస్తూ అవి జీవితం గలుచుకున్నారు ఆయన ఆలోచనలు చేసిన లెక్కలు వేసిన ఫార్ములాలు అన్ని ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాయి .అందుకే గణితశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటున్నాము. ఆయన మ్యాథ్స్ జీనియస్ గా కూడా పేరు పొందారు అని తెలియజేస్తూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు మరియు గణిత మేధావులు అందరికీ ఘనత దినోత్సవపు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమ గంధం వెంకట రమణయ్య గౌడ్ ని పాఠశాల సీనియర్ గణిత ఉపాధ్యాయుడైన లక్ష్మీనారాయణ కి మరియు గణిత ఉపాధ్యాయులైన అజీజ్ శాంతి శేఖర్, అంజనాదేవి , పావనీలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు గణితమునకు సంబంధించిన అనేక అంశాలను తమదైన శైలిలో ప్రాజెక్టు రూపంలో తయారుచేసి ముఖ్య అతిథులను తల్లిదండ్రులను అందరిని అబ్బురపరిచారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ,ప్రిన్సిపల్ మాధవీలత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# మధుమణి నర్సింగ్ హెూమ్ నందు అరుదైన శస్త్ర చికిత్స



**నంద్యాల బ్యూరో. డిసెంబర్ 21 .పల్లె వెలుగు ):**13 సంవత్సరాల బాలుడికి అత్యంత అరుదైన రక్తనాళాల ట్యూమర్(ఆంజియో ఫైబ్రోమా). శిరువెల్ల మండలం చిన్న కమ్మలూరు గ్రామానికి చెందిన హేమంత్ అనే 13 సంవత్సరాల అబ్బాయికి ముక్కు ద్వారా పూర్తిగా గాలి మూసుకొని పోయి ఎడమ ముక్కు నుండి రక్తం రావడం, గురకబెట్టడం రెండు సంవత్సరాలుగా బాధపడుతున్నారు. నంద్యాల మధుమణి నర్సింగ్ హెూమ్ నందు సిటీ స్కాన్ మరియు ఎమ్మారై స్కాన్ ఇతర పరీక్షలు చేసి అతనికి కౌమార దశలో మగ పిల్లలకు మాత్రమే వచ్చే అత్యంత అరుదైన అంజియో ఫైబ్రోమా అనే ముక్కు ట్యూమర్ కనుగొనడం జరిగింది. ఇది ముక్కు యొక్క వెనకాల భాగంలో మొదలై ముక్కు, కపాలం కింద ఎముకలు, మెదడు కింద మరియూ ముక్కు వెనకాల భాగాల్లో పెరుగుతూ ఉంటుంది. ఇది రక్తనాళాలకు సంబంధించిన గడ్డ కావటం వల్ల రక్త స్రావం ఎక్కువగా ఉంటుంది. కేవలం 7 నుంచి 8 మిల్లీమీటర్లు ఉన్న ముక్కు ద్వారా ఎండోస్కోపీ పరికరాన్ని వాడి అత్యంత ఆధునికమైన లేజర్లు, కోబ్లెటర్లు, మైక్రో డిబ్రిడర్లు మరియు డ్రిల్లింగ్ పరికరాలతో ఐదు గంటలు కష్టపడి విజయవంతంగా ఆ ట్యూమర్ను పూర్తిగా తీసివేయడం జరిగింది. ఇంటర్నల్ మ్యాగజిలరీ ఆర్ ట్రీ అనే పెద్ద రక్తనాళాన్ని క్లిప్పుల ద్వారా మూసివేసి ఆ తరువాత ట్యూమర్ను మొత్తం తీయడం జరిగింది. ఈ అరుదైన శస్త్ర చికిత్స రాయలసీమ ప్రాంతంలో మొదటిసారిగా మధుమణి నర్సింగ్ హెూమ్ లో జరిగింది. ఈ ఆపరేషన్ను డాక్టర్ చిత్తలూరు మనిదీప్ , చిత్తలూరు మధుసూదన్ రావు నిర్వహించగా దీనికి అత్యంత సున్నితమైన అనస్తీశాను డాక్టర్ బి మాధవి ఇచ్చారు.

# రిస్మస్ క్రికెట్ టోర్నమెంట్ విజేత నిర్మల్, ప్రేమ్ టీం.



**నందికొట్కూర్ డిసెంబర్ 21 (పల్లె వెలుగు✓)** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎండి రఫీ న్యూ క్వాలిటీ టైల్స్ కర్నూల్ వారి సహకారంతో శనివారం నందికొట్కూరు పట్టణంలోనే నాగలూటి రోడ్డు లోని క్రీడా మైదానంలో ఏబీయం సంఘం క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వాహకుడు వార్డు ఇంచార్జ్ రాజ్ కుమార్ ( సన్నీ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ముర్తు జవాలి, టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్ హాజరయ్యారు. ఈ సందఠరేగా వారు క్రికెట్ టోర్నమెంట్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఏబీయం పాలెం సంఘానికి చెందిన యవనస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సుమారుగా ఆరు టీములుగా ఏర్పడి పాల్గొన్నారు. ఆరు టీముల్లో చివరకు నిర్మల ప్రేమ్ కుమార్ టీం, మరియు కళాఖర్ టీం ఫైనల్ కి చేరుకున్నాయి. అనంతరం జరిగిన ఆటలో రెండు జట్లు హెూరాహెూరిగా తలపడగా చివరకు కళాఖర్ టీం రన్నర్ గా నిర్మల్ ప్రేమ్ కుమార్ టీం క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచింది. దీంతో ఏబియం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేత గా గెలుపొందిన నిర్మల్ ప్రేమ్ కుమార్ టీంకు నిర్వాహకులు రాజ్ కుమార్ ( సన్నీ) టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్, కాటే పోగు జాన్ పలువురు అభినందనలు తెలిపారు. టోర్నమెంట్లో విజేతగా నిలిచిన వారికి క్రిస్మస్ పర్వదినమున బహుమతులను అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు ఏబీయం సంఘస్తులు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన కర్నూల్ పట్టణానికి చెందిన న్యూ క్వాలిటీ టైల్స్ అధినేత ఎండి రఫీకి , అదేవిధంగా క్రికెట్ టీమ్ అందించిన గౌరు జనార్దన్ రెడ్డికి ఏబీయం సంఘ పెద్దలు మరియు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు ఏబీయం సంఘం యవ్వనస్తులు పాల్గొన్నారు.



## మహిళలు డబ్బు కోసం దేహీ అనకూడదు: నారా భువనేశ్వరి

**నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటన**

**మూడో రోజున శాంతిపురం, మొరసనపల్లిలో పలు కార్యక్రమాలకు హాజరు**

**డ్వాక్రా మహిళలతో ముఖాముఖి**




# చివరికి.. కన్నీరే

శ్రీవాయుగుండం... అన్నదాతల పాలిట వాయు'గండం'గా మారింది. గత నాలుగు రోజుల నుంచి శనివారం మధ్యాహ్నం వరకు కురిసిన వర్షాల కారణంగా వరి పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. ఖరీఫ్ సీజన్లో పండించిన వరి పంట చేతికి అందివచ్చిన సమయంలో.. వర్షాలు కురవడంతో తమకు చివరకు కన్నీరే మిగిలిందని రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షంతోపాటు ఈదురుగాలుల బీభత్సానికి ఉద్దానం ప్రాంతంలో కొంతమేర నష్టం జరిగింది. ఆ ప్రాంతాల్లో ఇంకా కోతకు సిద్ధంగా ఉన్న వరిపైరు నేలకు ఒరిగిపోయింది. ఇక శ్రీకాకుళం నుంచి ఇఛ్ఛాపురం వరకు పంటపొలాల్లో నిల్వ చేసిన వరి కుప్పలు తడిచి ముద్దయ్యాయి. పొలాల్లో నీరు నిల్వ చేరడంతో కోతకోసిన వరి కంకులు సైతం అక్కడక్కడా మొక్కలు మొలిచాయి. జిల్లావ్యాప్తంగా మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో వ్యవసాయశాస్త్రవేత్తలు బ ృందంతోపాటుగా.. జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు పలు ప్రాంతాల్లో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ప్రాథమికంగా నష్ట నివేదిక అందకపోవడం.. రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదు అందకపోవడంతో నష్టం ఎంతన్నదీ చెప్పలేమని వ్యవసాయశాఖ జేడీ త్రినాథస్వామి వెల్లడించారు. ఇదిలా ఉండగా.. రబీ సీజన్లో సాగుచేస్తున్న మినప, పెసలు పంటలు నీట మునిగాయి. ప్రస్తుతం వర్షం విడిచిపెట్టడంతో ఆదివారం నుంచి క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి వాస్తవాలను తెలుసుకోనున్నారు.

# అల్లు అర్జున్ పై రేవంత్ రెడ్డి ఫైర్

అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని, థియేటర్ బయట పరిస్థితి బాగోలేదని, మీరు ఇక్కడ నుంచి వెంటనే వెళ్లిపోకపోతే పరిస్థితి అదుపుతప్పుతుందని డీసీపీ చెప్పినా... సినిమా చూసి వెళతానని అల్లు అర్జున్ చెప్పారని మండిపడ్డారు.

మీరు వెళ్లకపోతే మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి వస్తుందని డీసీపీ హెచ్చరించి, ఆయనను బలవంతంగా కారులో ఎక్కించారని తెలిపారు. బయటకు వచ్చిన తర్వాత కూడా అక్కడి నుంచి నేరుగా వెళ్లిపోకుండా... కారు రూఫ్ టాప్ నుంచి బయటకు వచ్చి, చేతులు ఊపుతూ వెళ్లాడని విమర్శించారు. అంత జరిగిన తర్వాత కూడా చేతులు ఊపుతూ ఉన్నాడంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. ఒక మహిళ మ ృతికి అల్లు అర్జున్ కారణమని చెప్పారు.

ఇకపై సినిమాలకు బెనిఫిట్ షోలు వేసుకోవడానికి, టికెట్ రేట్లను పెంచుకోవడానికి అనుమతించబోమని రేవంత్ స్పష్టం చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు బెనిఫిట్ షోలు కుదరవని, టికెట్ ధరల పెంపు ఉండదని అన్నారు.

# పార్టీని బలోపేతం చేయడమే కార్యకర్తల లక్ష్యం కావాలి

**- సిపిఐ శత జయంతి ఉత్సవాలను**

**పండుగలా నిర్వహించాలి**

**- కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు**

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 21.పల్లె వెలుగు ):**సీపీఐ పార్టీని బలోపేతం చేయడమే కార్యకర్తల లక్ష్యం కావాలని, సిపిఐ శత జయంతి ఉత్సవాలను పండుగలా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమితి సమావేశాలు జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాంమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందఠరేగా ముప్పాళ్ళ నాగేశ్వరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 సంవత్సరం డిసెంబర్ 26న ఆవిఠవించి 100 సంవత్సరాలు పూర్తయిందని, శత వసంత వేడుకలను ఒక పండుగలా గ్రామస్థాయి నుండి నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై బలమైన సంబంధాలను ఏర్పరచుకున్నప్పుడే పార్టీ నిర్మాణం బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. సిపిఐ పార్టీకి పదవులు, అధికారం ముఖ్యం కాదని, ప్రజలు, ప్రజా సమస్యలే ముఖ్యమన్నారు. తెలంగాణలో భూ పోరాటం చేసి పది లక్షల ఎకరాలను సేకరించి పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ పార్టీదన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాగ్దానాల అమలుకు పార్టీ శ్రేణులు క ృషి చేయాలని, పేదల ఇళ్ల కోసం సచివాలయ వద్ద అర్జీల కార్యక్రమం విజయవంతమైందని, రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో సాధించేవరకు సిపిఐ పార్టీ పేదలకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలపై పార్టీ శ్రేణులు ధర్నాలు, నిరసనలు వ్యక్తం చేయాలని చేయాలని ఆయన పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలపై పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా వాలంటీర్లకు పదివేల రూపాయలు ఇస్తామన్న తెలుగుదేశం నాయకుల హామీలు ఏమయ్యాయని ఆయన నిలదీశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగపూరితమైన కమ్యూనిస్టు పార్టీ చరిత్ర శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

మాట్లాడుతూ జిల్లాలో శత జయంతి వారోత్సవాలు పార్టీ శాఖలున్న ప్రతి చోట పార్టీ పతాకావిష్కరణ నిర్వహించి, ఘనంగా పండగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. సుంకయ్య, కె. రాధాక ృష?, పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్, ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి కే భాస్కర్,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ రాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనంజయుడు,జిల్లా సమితి సభ్యులు ప్రభాకర్, శివయ్య, హరినాథ్, సామేలు, సంజీవులు, సుబ్బారెడ్డి, సోమన్న, శ్రీనివాసులు, ప్రతాప్, వెంకట్ శివుడు, భార్గవ్, బాలక ృష?, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు లక్ష్మీదేవి, షమీం బేగం, రజిత, గోస్పాడు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేయండి



## నిరీ?త కాలవ్యవధిలో అర్జీలను పరిష్కరించండి

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 21.పల్లె వెలుగు ):రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు రసీదును సంబంధిత అర్జీదారులకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ నుండి జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ తో కలిసి జూమ్ వీడియో కానారేన్స్ ద్వారా రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో జరిగిన రెవెన్యూ సదస్సుల ప్రగతిని సమీక్షిస్తూ రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు రసీదును సంబంధిత అర్జీదారులకు ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించదగ్గ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి సంబంధిత నివేదికలను పంపాలన్నారు. ఇప్పటివరకు వచ్చిన అర్జీలలో పరిష్కరించిన వాటిలో ఉత్తమైన పరిష్కారాలుగా గుర్తించిన వాటి వివరాలను పంపాలని ఆర్డిఓలను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ప్రతి ఒక్క అర్జీని నిరీ?త వ్యవధిలోపల తప్పనిసరిగా పరిష్కరించాలని తెలిపారు. ఇప్పటివరకు పరిష్కార నివేదికలో ఇవ్వని మండలాలు సంబంధిత పరిష్కార వివరాల నివేదికలు త్వరితగతిన ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సమస్యకు నాణ్యతతో కూడిన పరిష్కార మార్గాన్ని సూచించాలన్నారు. ఆర్డీఓ, తాసిల్దార్ కార్యాలయాల్లో రికార్డు రూములు సక్రమంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలు వాటి ఎండార్స్మెంట్లు ముఖ్యమంత్రి



కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నందువల్ల ప్రతి అర్జీని నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా నిరీ?త వ్యవధి లోపల పరిష్కరించాలన్నారు. అర్జీలు పరిష్కారంలో తలెత్తిన లోపాలను సరిదిద్దుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులకు పెండింగ్లో ఉన్న భూసేకరణ, ఇతర పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ జూమ్ వీడియో కానారేన్స్ లో ఆర్డీవోలు, అన్ని మండలాల తాసిల్దారులు, మండల స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య శాఖ వనరులను అభివృద్ధి పరచండి



### -జిల్లాలో మత్స్య వినియోగాన్ని పెంచండి
### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 21 .పల్లె వెలుగ ):జిల్లాలో జిల్లాలో మత్స్య శాఖ వనరులను అభివృద్ధి పరచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మత్స్య శాఖ ఉప సంచాలకులు రాఘవరెడ్డిని ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి ఇరిగేషన్ ఎస్ ఇ సుబ్బరాయుడు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో మత్స్యశాఖ వినియోగం పెంచడంతో పాటు వనరులను అభివృద్ధి చేయాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 2020-21 నుండి 2024-25 వరకు జరిగిన ప్రగతి నివేదికలను కలెక్టర్ సమీక్షిస్తూ మత్స్య శాఖ వినియోగాన్ని జిల్లాలో విస్తృతంగా పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ పథకం కింద ఫిష్ సీడ్స్ స్టాకింగ్, టూ వీలర్స్, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్స్, మినీ ఫిష్ రిటైల్ అవుట్లెట్, వ్యాల్యూ ఆడెడ్ ప్రాజెక్ట్స్, 50 లక్షల యూనిట్ ల గురించి వివరాలు అడిగి తెలుసుకుంటూ ఆక్వా హబ్ ఏర్పాటుకు కూడా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాయలసీమ జిల్లాల్లో మత్స్య వినియోగాన్ని పెంచడానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వరా?ంధ్రప్రదేశ్



విజన్ డాక్యుమెంట్ 2047 ప్రణాళిక ప్రకారం 15 శాతం వృద్ధి సాధించాలంటే మత్స్యకారులకు అడ్వాన్సుడ్ ఫింగర్ లింగ్ చేప పిల్లలను సరఫరా చేయడానికి తగినన్ని చేప పిల్లల పెంపక కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు అనువైన భూమిని మరియు ఔత్సాహికులను గుర్తించి ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యల్పంగా చేపల పెంపకం మన జిల్లాలోనే ఉందన్నారు. మత్స్య సంపద అభివృద్ధి చెందడానికి కృషి చేయాలన్నారు.

## అంతరిక్ష ప్రయోగాలు మరింత సులభతరం




నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 21.పల్లె వెలుగు ):శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్), లోని బెసిక్ సైన్స్ విభాగం నుండి క్రయోజెనిక్ ట్రీట్మెంట్,మెటీరియల్ ప్రాసెసింగ్ ఎక్విప్ మెంట్ పైన ఆరు రోజుల ఎఐసిటిఇ, ఆటల్ స్పాన్సర్డ్. ఆన్లైన్ అధ్యాపక శిక్షణ కార్యక్రమం 16 వ తేది నుండి 21 తేది డిసెంబర్, వరకు జరిగిందని ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం తెలిపారు. ఈ అధ్యాపక శిక్షణ కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రొఫెసర్స్, శాస్త్రవేత్తలు, వక్తలుగా వ్యవహరించారని కన్వీనర్ డాక్టర్. శేషయ్య తెలియజేశారు. ఈ ఎఐసిటిఇ కార్యక్రమంలో జెఎన్టీయుఎ ఇంచార్జ్ వైస్ చాన్స లర్ సుదర్శనరావు మాట్లా డుతూ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, తక్కువ ఉషో?గ్రత వద్ద కూడ తట్టుకోగల సామర్థ్యం ఉన్న రాకెట్ ల ఇంజన్ లపై పరిశోధనలు దేశ పురోభివద్ధికి ఆవశ్యకం అని తెలిపారు. కో ఆర్డినేటర్ డాక్టర్ బాల తేజ మాట్లాడుతూ క్రయోజనిక్ ఇంజన్ ద్వారా అదనపు శక్తితో కాకుండ తక్కువ శక్తితో కూడ ప్రయోగాలు చేయటంతో పాటు, వనరుల -అవసరం ఉండదని, అంతరిక్ష ప్రయోగాలను మరింత సులభతరం చేయనున్నాయని తెలిపారు .ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా 300 వంది, అధ్యాపకులు రిజిస్టర్ అయ్యారని కో-కొఆర్డినేటర్ డాక్టర్ మధు శేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర విభాగాల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 20 .పల్లె వెలుగు ):కోవెలకుంట్ల పట్టణ శివారులోని జ్యోతి సి బి ఎస్ సి స్కూల్ స్కూల్ వార్షికోత్సవం సందరరేగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిబిరంలో స్కూల్ కరస్పాండెంట్ సవిత్ కుమార్ రెడ్డి స్వయంగా రక్తదానం చేయడంతో పాటుగా తమ సిబ్బంది దాదాపు 50 మందికి పైగా రక్తదానం చేశారని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, నంద్యాల రెడ్ క్రాస్ డి ఎఫ్ ఓ అబ్దుస్ సమి తదితరులు పాల్గొని రక్తాన్ని సేకరించారు.ప్రతి సంవత్సరము స్కూల్ వార్షికోత్సవం సందరరేగా రెడ్ క్రాస్ సంస్థకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన జ్యోతి స్కూల్ వారిని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో




అభినందించారు.జ్యోతి స్కూల్ చైర్మన్ సవిత్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారు తలసిమియా చిన్నారులకు ఉచితంగా రక్తం అందించడంతోపాటుగా, ప్రభుత్వ ఆసుపత్రికి 30 శాతం ఇస్తూ అక్కడికి వచ్చే రోగులకు అందిస్తారని, అంతేకాకుండా రక్తం ద్వారా వచ్చే ప్రతి రూపాయి సమాజసేవ కార్యక్రమాలకు ఉపయోగిస్తారని అందుకోసమే మేము ప్రతి సంవత్సరము రెడ్ క్రాస్ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.

# రీస్తు బోధనలతో మానవాళికి మేలు

### -టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 21.పల్లె వెలుగు ):నంద్యాల :క్రీస్తు బోధనలు ఆచరణీయమని, దయామయుడు అయిన ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు.ఈ సందరరేగా స్థానిక గాంధీనగర్ లో ఉన్న యేసు రాజా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ అనుహూ నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందరరేగా ఏసుక్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ, శత్రువులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతిదూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని, ప్రేమ.. శాంతితో జీవిస్తూ ఆ ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దామని ఫయాజ్ పిలుపునిచ్చారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది అలాగే చిన్నారులతో కలిసి సెమీ క్రిస్మస్ కేకును కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్తేర్ , పాస్టర్ ప్రతాప్ , ఏర్మియా , తాటికొండ బుగ్గ రాముడు , దీపక్ రెడ్డి , జయప్రకాష్ , గోపి , బషీర్ , అలీ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి :

### జేపసీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానిస్తే దేశాన్ని అవమానించినట్లే కాంగ్రెస్ ఇన్చార్జి బరగొడ్ల హుస్సేన్




ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 21పల్లె వెలుగు ఏఐసి సి అధ్యక్షులు మల్లికార్జున కార్గే గ పిసిసి అధ్యక్షురాలు షర్మిల జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బరగోడ్ల హుస్సేన్ భాష మరియు జై ఎస్ కమిటీ అలాగే మాల మహానాడ సభ్యులతో కలిసి పార్లమెంట్లో జరిగిన సమావేశాల్లో అమిత్ షా మాటలాడిన అవహేళన తీరును వ్యతిరేకిస్తూ జై కాంగ్రెస్ జై భీమ్ అంటూ వినాదాలతో ఆళ్లగడ్డ నాలుగు రోడ్ల సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి క్షమాపణలు చెప్పాలని నాయకులు కోరారు ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బర్గోడ్ల హుస్సేన్ బాషా కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు శంషుల్ హక్కు డాక్టర్ చెన్నయ్య సమాజ సేవకుడు బీరువాల భాష తదితరులు మాట్లాడుతూ భారత రాజ్యాంగము గొప్ప రాజ్యాంగమని దానిని రచించిన ప్రపంచ మేధావిని అవహేళనగా మాట్లాడడం భారతదేశానికి మచ్చని ప్రపంచ దేశాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా మేధావిని ఆయనకు మొక్కుతూ ఉంటే దేశంలో సాక్షాత్తు హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా విమర్శించడం అవహేళన గా మాట్లాడడం ఆయన విజ్ఞతకే తెలుస్తుందని వారన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అగౌరపరిస్తే దేశాన్ని అగౌరపరచడమే అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాల మహానాడు నాయకులు పాల్గొన్నారుఘ

## పరివర్తన లైఫ్ సెంటర్ నందు వైభవంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 21.పల్లె వెలుగు :రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నంద్యాల పట్టణం ఎస్ఆర్బిసి కాలనీ సమీపంలోని పరివర్తన లైఫ్ సెంటర్ నందు వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ అమీర్ బాషా, దేశం సుధాకర్ రెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా షేక్ అమీర్ బాషా దాదాపు 100 మంది చిన్నారులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు, అనంతరం చిన్నారులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని వారి సేవలను ప్రజలు మరువరారని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వారిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలను చేపట్టడం తమకెంతో సంతృప్తిని అందిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాలని ఇలాంటి మరెన్నో జన్మదినాలను జరుపుకోవాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. చిన్నారుల మధ్య వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

సిరివెళ్ల డిసెంబర్ 21 పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని కామినేని పల్లె వైఎస్ఆర్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందరరేగా వైయస్సార్ పార్టీ నాయకులు సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు ఈ సందరరేగా వైఎస్ఆర్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఉచితంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ



నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని వారి సేవలను ప్రజలు మరువరని వారు తెలిపారు.





# మిల్టన్ స్కూల్ నందు ఘనంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలు.

స్థానిక మిల్టన్ గ్రామర్ హై స్కూల్ నందు సపోజ్ క్రిస్మస్ చాలా ఘనంగా జరిగింది. ఈ సందరాన్నే పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ రమేష్ బాబు గారు మాట్లాడుతూ

ఏసుక్రీస్తు గురించి ఆయన బోధనల గురించి చక్కగా వివరించడం జరిగింది. ఏసుక్రీస్తును మనమంతా ఆదర్శంగా తీసుకొని జీవితంలో మెలగాలని ఈ సందరరేగా తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ బి నాగరాజ్ గారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది జరుపుకునే పండుగ క్రిస్మస్ అని క్రిస్మస్ అంటే ప్రేమించడం అని ఇవ్వడం అని సేవ చేయడం అని క్షమించడం అని అర్థమని ఈ సందరరేగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇజ్రాయిల్ భరత్ బాబు సి ఎస్ ఐ హెూలీ చర్చ్ గారు హాజరై పిల్లలకు ఏసుప్రభు యొక్క బోధనలు తెలియజేసిఆశీర్వాదాన్ని అందించారు. క్రిస్మస్ ఏసుక్రీస్తు జన్మదినానికి గుర్తుగా ప్రపంచం ప్రపంచవ్యాప్తంగా కోట్ల ప్రజలు జరుపుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. ఏసుప్రభు మానవ రూపంలో వచ్చి ప్రజల యొక్కపాపాలను తొలగించడానికి వచ్చాడని ఈ సందరరేగా తెలియజేశాడు. ఇంకా ఈ కార్యక్రమంలో డేవిడ్ గారు శ్రీ దేవ ప్రసాద్ గారు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క పాటలతో అందరినీ అలరించారు. చివరిగా ఏసుక్రీస్తు పాటలకు పిల్లల చక్కని న ృత్యం ప్రదర్శించబడింది. ఇంకా ఈ కార్యక్రమంలో సీఈవో వెంకటేష్ గారు.. వైస్ ప్రిన్సిపాల్ రంగస్వామి సార్.. ఇన్చార్జి మేడం సుశీల.. లావణ్య. జై సింహ మొదలగు అబ్రహం.. మరియమ్మ.. సునీత మొదలగు వారు పాల్గొని ఈ సపోజ్ క్రిస్మస్ను ఘనంగా ముగించారు..





## బసవతారకం హాస్పిటల్ బృందంతో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ...**
**పల్లె వెలుగు** సిరివెళ్ల. డిసెంబర్ 21.

సిరివెళ్ల మండలం రాజనగరం గ్రామంలో తానా అధ్యక్షుడు శ ృంగవరపు నిరంజన్ ఆధ్వర్యంలో బసవతారకం హాస్పిటల్ బ ృందంతో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు మాట్లాడుతూ ఈ క్యాన్సర్ మెడికల్ క్యాంపు ఈ ఏరియాలో మొట్టమొదటిసారిగా పెట్టడం జరిగింది ప్రజల ఆరోగ్యాన్ని ద ృష్టిలో పెట్టుకొని ప్రజల కోసం అని చెప్పి ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసిన తానా అధ్యక్షుడు శ ృంగారపు నిరంజన్ కి ధన్యవాదాలు తెలియజేశారు...

నేను ఎలక్షన్లో క్యాంపెనింగ్ తిరిగేటప్పుడు ప్రతి ఒక ఇంటికి వెళ్లడం జరిగింది అక్కడ ఎవరో ఒకరు హెల్త్ ప్రాబ్లం తో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు గ్రామస్థాయిలో కూడా ఇలాంటి మంచి మెడికల్ క్యాంపు పెట్టి ప్రజల కు ఉచితంగా సేవ చేస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది...

గతంలో నేను మినిస్టర్ గా ఉన్నప్పుడు మోకాళ్ళ నొప్పులకు ఫ్రీగా వైద్యం చేపించుకోవడానికి వేల మందికి లెటర్లు ఇవ్వడం జరిగింది...

ఇప్పటి కాలంలో చిన్న వయసు వారికే మోకాళ్ళ నొప్పులు జబ్బులు రావడానికి కారణం ముఖ్య ఉద్దేశం మనం త్రాగే నీరు మనం తినే ఫుడ్ వాళ్ళ వస్తున్నాయి అప్పట్లో చాలా వరకు మంచి ఫుడ్ మంచి నీరు తీసుకునే వాళ్ళు కనుక ఇప్పటి ఈ ఊరిలో చాలా మంది పెద్ద వయసు వారు కనపడుతున్నారు...

అందుకోసమని చంద్రబాబు నాయుడు గారు కూడా ఆర్గానిక్ పంటలనే పండించాలని నిర?యం తీసుకున్నారు ఆర్గానిక్ వస్తువులతో పండించే పంటల కు సిటీలో మంచి డిమాండ్ ఉంది...

బసవతారకం క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ను నేను చెక్ చేయడం జరిగింది మనకు క్యాన్సర్ ఉందా లేదా అనేది చెక్ చేసిన కొద్ది నిమిషాలలోనే తెలియజేయడం జరుగుతుంది ఒకవేళ ఏమైనా క్యాన్సర్ సూచనలు ఉంటే వెంటనే హైదరాబాద్



బసవతారకం హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ కింద ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుంది....

ఈ క్యాన్సర్ స్కానింగ్ ముఖ్యంగా మహిళలు 30 సంవత్సరాలు దాటిన వారు చెక్ చేపించుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను మనందరి కోసం ఇక్కడ ఈ మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసారు ప్రతి ఒక్కరూ దీన్ని ఉపయోగించుకోవాలని కోరుకుంటున్న...

వచ్చే తరాల వారికి ఈ క్యాన్సర్ జబ్బు లేకుండా చూసుకోవాడానికి ఏమి చేయాలనేది కూడా నేను ఆలోచిస్తున్నాను కచ్చితంగా ఈ క్యాన్సర్ నిర్మూలనకు పోరాడుతానని చెప్తున్నాను అని వారు తెలిపారు

## ఎపి మోడల్ స్కూల్ లో రామానూజన్ జన్మ దినోత్సవ వేడుకలు.

**బేతంచెర్ల డిసెంబర్ 21 పల్లె వెలుగు**

బేతంచెర్ల మండలం గొర్మానుకొండ గ్రామ పరిధిలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ నందు అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా విద్యార్థులకు గణితంలో సులభ పద్ధతులను ఉపయోగించడం ద్వారా వేగంగా గణిత సమస్యలను పరిష్కరించడం ఎలాగో, విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు స్వర?లత మరియు వెంకటలక్ష్మి వివరించడం జరిగింది. ఈ సందరాన్నే పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి,పుష్పాంజలి ఘటించడం జరిగింది. తదనంతరం గణితంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మర్యాదాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భక్తుల గోవింద నామస్మరణంతో మార్మోగిన శ్రీ మద్దిలేటయ్య క్షేత్రం




**బేతంచెర్ల డిసెంబర్ 21 పల్లె వెలుగు).** ధనుర్మాసంను పురస్కరించుకొని శనివారం బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో కొలువై ఉన్న లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం ప్రముఖ వైష?వ క్షేత్రం శ్రీ మద్ధిలేటీ స్వామి దేవాలయంలో వెలసి ఉన్న,శ్రీ మద్దిలేటీ స్వామి శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మ వార్లను, ధనుర్మాసం శనివారం నాడు,సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చి పూజలు చేశారు. భక్తుల సందడితో ఆలయ పరిసరాలు కిక్కిరిసి పోయాయి. భక్తి శ్రద్దలతో శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు. ఉపకమిషనర్ %డ% శ్రీ మద్ధిలేటీస్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు భక్తులకు ఎటువంటి అసౌఖర్యములు కలుగ కుండా ఆలయ సిబ్బందితోకలిసి పర్యవేక్షణ గావించారు. శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు, తీర్థ ప్రసాదములు అందజేశారు.

## మొట్ట మొదటి సారి శ్రీ వెంకటేశ్వర స్వామి పడిపూజ.



**బేతంచెర్ల డిసెంబర్ 21 పల్లె వెలుగు** ధనుర్మాసమును పురస్కరించుకొని బేతంచెర్ల పట్టణం లోగల, శ్రీ పూదోట లింగావదూత ఆశ్రమం ( పూదోట మఠం ) నందు మొట్ట మొదటి సారి, కలియుగ ప్రత్యక్ష దైవం ,శ్రీ వెంకటేశ్వర స్వామి ఏడుమెట్ల పడిపూజ, ప్రత్యేక పూజాకార్య క్రమంను నిర్వహించడం జరిగింది. ఈ పడిపూజ శ్రీ గోవింద స్వామి మాలాధారుల బ ృందం వారి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వైభవో పేతంగా నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమం నకు,శ్రీరామ ఎలక్ట్రికల్స్ ( బేతంచెర్ల ) యజమాని రాము యాదవ్ దంపతులు, శ్రీ స్వామివారి పంచ లోహ విగ్రహమును బహుకరించారు. మొదటి రోజు శుక్రవారం రాత్రి రాము యాదవ్ దంపతులు పూజలో పాల్గొన్నారు. గోనింద స్వామి నామ దారుల బ ృందం పెద్దలు ప్రసాద్ రెడ్డి, నరేష్, నాగ మోహన్, శ్రీనివాసులు, ఆర్ఎంపి డాక్టర్ గౌడ్, తెలుగు వెంకటేశ్వర్లు, చంద్ర మోహన్, తిరుమలేశ్వర రెడ్డి తదితర బ ృందం వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు,ప్రజలు కలిసి,శ్రీ వెంకటేశ్వర స్వామి ఏడుమెట్ల పడి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు పూజలో పాల్గొన్నవారికి,శ్రీస్వామి వారి తీర్థ ప్రసాదములను,గోవింద స్వామి మాలాధారుల బ ృందం నిర్వాహకులు అందజేశారు. అలాగే శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో ఉన్న, శ్రీ వెంకటేశ్వర స్వామికి ధనుర్మాస శనివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు.

## మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మ దిన వేడుకలు.



**బేతంచెర్ల డిసెంబర్ 21 పల్లె వెలుగు** కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమం ను శనివారం నాడు బేతంచెర్ల పట్టణంలోని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి,బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, ఖాజాహుసేన్ ముర్తు జావలి, , బీరవోలు నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్య మంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్బంగా కేక్ కట్ చేసి, వైయస్ జగన్ మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలోబేతంచెర్ల వార్డు కౌన్సిలర్లు ,బేతంచెర్ల మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు, బేతంచెర్ల మండలస్థాయి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,ఇతర ప్రజా ప్రతినిధులు,వైఎస్ జగన్ మోహన్ రెడ్డిసానుభూతిపరులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆందరూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మ దిన శు భాకాంక్షలు తెలియ జేశారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**బేతంచెర్ల డిసెంబర్ 21 పల్లె వెలుగు .** గణితం అంటే సమస్య కాదు సాధన అనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకుని, గణితంలోని మెళకువలను గ్రహించి, ప్రతి విద్యార్థి గణితంలో ఆసక్తిని పెంచుకోవడం ద్వారా సమస్యలను పరిష్కరించుకుని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఫర్హాత్ జహాన్ ఆకాక్షించారు. గోర్లగుట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో, డిశంబర్ 22 సెలవుదినం కావడంతో, ముందస్తుగా శనివారం నాడే గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గారి జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. మొదట ప్రధానోపాధ్యాయురాలు రామానుజన్ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రంలో ఎన్నో ఫార్ములాలను కనుగొన్నారని, 1887లో జన్మించిన ఆయన గణితంలో 3900 సమస్యలకు సులభతరమైన పరిష్కారాలను కొనుగొన్నారని, అయితే కేవలం 32 సంవత్సరాల వయస్సులోనే మరణించడం దురద ృష్టకరమని, విద్యార్థులు ఆయనను సూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా పాఠశాల గణిత ఉపాధ్యాయిని శ్రీమతి మారుతీ దేవి గారిని పాఠశాల ఉపాధ్యాయ బ ృందంచే శాలువ మరియు పూలమాలతో ఆత్మీయ సత్కారం చేశారు. గణితంలో వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహ ఉపాధ్యాయులు శివ కుమార స్వామి, వరలక్ష్మి, మురళి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే నిర్వహణతో దోమల అభివృద్ధిని అరికట్టవచ్చు

## సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి:



**సిరివెళ్ల.( పల్లె వెలుగు** నాడుస్థానిక ఆసుపత్రి పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలచేనిర్వహించారు

ఈ సందరరేగా ఫ్రైడే డ్రైడే గురించి మరియు దోమల నియంత్రణపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

గుడ్లు పెట్టిన తర్వాత లార్వా,ప్యూపా దశ నుండి దోమగా మారడానికి వారం రోజులు పడుతుందని వారానికి ఒకసారి ఫ్రైడే డ్రైడే నిర్వహిస్తే దోమల అభివృద్ధిని అరికట్టవచ్చని తెలిపారు.

పనికిరాని కూలర్లు, టైర్లు, పాత్రలు, డ్రమ్ములు,పూల కుండీలు రోళ్లు మరియు వాడి పడేసిన కొబ్బరి బోండాలు , అవసరమైన వాటిని వారానికి ఒకసారి నీటిని తొలగించి వాడుకోవచ్చని పనికిరాని నీటి నిలువలు ఉన్న కంటైనర్ లను తీసి వేయవలెనని తెలిపారు.

ఇండ్లలోని మరియు ఇంట బయట నీటి నిలువలను వారానికి ఒకసారి నీటిని తొలగించి వాడుకోవచ్చు అని తెలిపారు

మరియునీటి ట్యాంకునకు తప్పనిసరిగా మూతలు ఉంచవలెనని తెలిపారు

దోమతెరలు వాడడం మరియు దోమల నివారణ మందులను వాడుకోవడం వల్ల దోమకాటు నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు .

పొడుగు చేతులు గల చొక్కాలు మరియు ప్యాంట్లు ధరించవలెనని, పిల్లలకు శరీర భాగాలు పూర్తిగా కప్పబడునట్లు దుస్తులు వేయవలెనని తెలిపారు .

మురికి కాలువలో చెత్తాచెదారము చేరుకోకుండా కాలువల్లో నీరు పారేట్లు చేసుకోవాలన్నారు.

జ్వరం వచ్చిన వెంటనే మీ సబ్ సెంటర్ పరిధిలోని ఆరోగ్య సిబ్బందిచే గాని ఆరోగ్య కేంద్రంలో గాని రక్త పరీక్ష చేయించుకుని చికిత్స తీసుకోవాలనితెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వ్యక్తిగత శుభ్రత పాటించడం మరియు కాచి వడపోసిన నీటిని తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సరస్వతి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవం-ధ్యానం చేస్తున్న చిన్నా రులు.



**బేతంచెర్ల డిసెంబర్ 21 పల్లె వెలుగు** ఏకగ్రత, పట్టుదల, జ్ఞాపక శక్తి, బుద్ధి కుశలత పెంచుకోవడానికి, సమాజ శ్రేయస్సు, అంతర్గత పరివర్తన కోసం ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలని సీనియర్ ఉపాధ్యాయుడు శివ కుమార స్వామి తెలిపారు. గోర్లగుట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో డిశంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా, ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఫర్హత్ జహాన్ అనుమతితో పాఠశాల విద్యార్థులందరిచే 10 నిముషాలపాటు శ్వాస మీద ధ్యాస ధ్యానం చేయించారు. దీనిని ప్రతి రోజు అలవాటుగా చేసుకొని, అభ్యాసం చేయాలన్నారు.

## దివ్యాంగులకు, వితంతువులకు, వృద్ధులకు

# ఉచితంగా కొత్త వస్త్రాలు పంపిణీ చేసిన - నాగేశ్వరరావు.





**పాములపాడు డిసెంబర్ 21 పల్లె వెలుగు** – పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో దివ్యాంగులకు, వితంతువులకు, వ ృద్ధులకు అంతర్జాతీయ సమాజ సేవకుడు %డ% అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు, ఆయన తల్లి మాజీ గ్రామ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ తో కలిసి ఉచితముగా బట్టలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందరరేగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా దివ్యాంగులకు, వితంతువులకు, వ ృద్ధులకు ప్రతి సంవత్సరం క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి, రంజాన్, హెూలీ, పండుగలని పురస్కరించుకొని పేదవాళ్లు కూడా, ఉన్న వాళ్లతో సమానంగా కొత్త బట్టలతో సంతోషంగా పండుగలు చేసుకోవాలనే ఉద్దేశంతో ఉచితంగా బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరము వేంపెంట గ్రామంలో కుల మతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా చీరలు, తెల్ల అంగీలు, అడ్డ పంచలు,ప్యాంట్లు, కలర్ అంగీలు 100 మంది పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేద ప్రజల కళ్ళలో ఆనందం చూడడమే నా ముఖ్య ఉద్దేశమని అన్నారు. నేను దాదాపు గత 20 సంవత్సరాలుగా పేదరిక నిర్మూలల కోసం అనేక సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మానవ హక్కుల కోసం పోరాటం చేయడం వలన నాకు సింగపూర్ లో గౌరవ డాక్టరేట్, హైదరాబాదులో వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది అన్నారు. యువతి, యువకులందరూ బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొందిన తర్వాత, వ్యాపారవేత్తలుగా ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత పేదల కోసం ఒకసారి ఆలోచించి, వారికి తమ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు యువసేన టేకూరి.రాజేష్,టీ.కిరణ్, పి.నాగేశ్వర నాయక్,యన్.స్వాములు, దివ్యాంగులు, వితంతువులు, వ ృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వెడుకలు



**కొత్తపల్లి: డిసెంబర్ 21 పల్లె వెలుగు** మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగ వైఎస్ఆర్సిపి నాయకులు జెడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డిలు జరుపుకున్నారు .ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు అందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకొన్నారు. రాష్ట్రంలో అర్హతకలిగి ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందించడంతో పాటు అభివ ృద్ధి కార్యక్రమాలను సైతం మారుమూల ప్రాంతాలకు అందించి ప్రజాపాలనను రాష్ట్రంలో అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాలరాజు, మాజీ నాగంపల్లి సోసైటీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, వైఎస్సార్సీపీ నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగ ఎల్లయ్య, శ్రీనివాసులు యాదవ్, మునిరంగ, అచ్చిరెడ్డి, రహంతుల్లా, క ృషా?, రవీంద్రారెడ్డి, సోమల రవీంద్రారెడ్డి, లింగారెడ్డి, నంద్యాల ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.



# సంగమేశ్వర శిఖర గోపురానిక పూజలు



### -కృష్ణాదిలో ప్రమాదకరంగా పడవ ప్రయాణాలు

**కొత్తపల్లి: డిసెంబర్ 21 పల్లె వెలుగు** శ్రీశైలం జలాశయంలో రోజురోజుకు నీటిమట్టం తగ్గుతూ వస్తుంది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా శనివారం నాటికి 862 అడుగులకు చేరుకుంది. దీంతో మండలంలోని సప్తనది సంగమ తీరంలో క ృషా?జలాల్లో సంగమేశ్వర శిఖర గోపురం మూడు అడుగుల మేర బయటపడింది. దీంతో ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ గోపురభాగంలో దేవతామూర్తుల పటాలు ఉంచి పూజాకార్యక్రమాలు చేశారు. గోపుర భాగానికి కుంకుమార్చన. పుష్పార్చన, క ృషా?జలాలతో అభిషేకం వంటి తదితర పూజాక్రతువులు చేశారు. క ృషా?నదిలో ప్రమాదకరంగా పడవ ప్రయాణాలు క ృషా?నది జాలాలనుంచి క్రమేపీ ప్రాచీన సంగమేశ్వరాలయం జలాధీవాసం వీడుతుంది. దీంతో బయట పడుతున్న ఆలయాన్ని సందర్శించేందుకు తెలంగాణ నుంచి క ృషా?నదిలో బోటుప్రయాణం ద్వారా నీళ్లల్లోని ఆలయాన్ని వీక్షిస్తున్నారు. దీనికోసం బోటు నిర్వాహకులు సందర్శకుల నుంచి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేయడంతోపాటు, ఎటువంటి నిబంధనలు పాటించకుండా సందర్శకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. లైఫ్ జాకెట్లు లేకుండా సందర్శకులను క ృషా?నదిలో మరబోట్లతో చక్కర్లు కొట్టిస్తున్నారు. దీంతో పాటు ఆలయం చుట్టూ ఉన్న ఉప ఆలయాల గోపుర బాగాలు బయట పడుతుండడంతో మచ్చే బోట్లకు ఎక్కడ ప్రమాదం వాటిల్లుతుందోనని భక్తులు భయాందోళనకు గురిఅవుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మరబోట్లను తిప్పుతూ సందర్శకులు, భక్తుల ప్రాణాలతో బోట్ల నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారని కొంతమంది భక్తులు, సందర్శకులు గుసగుసలాడుతున్నారు. సంబంధిత అధికారులు మరబోటు నిర్వాహకులపై చర్యలు తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్న విమర్శలు వెల్లువేత్తుతున్నాయి



## సమగ్ర యాజమాన్యం పద్ధతులు పాటించండి....

### మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యలు....

**వెలుగోడు డిసెంబర్ 21 పల్లె వెలుగు** వేల్పనూరు గ్రామంలో రబిలో సాగు చేసిన మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి ఏవో పవన్ కుమార్ మరియు డిఆర్సి ఏవో హేమలత పరిశీలించారు. వారు మాట్లాడుతూ కత్తెర పురుగు ఉధ ృతిని, పురుగు కలిగించే నష్టాన్ని ద ృష్టిలో పెట్టుకొని మొక్కజొన్న రైతులు విత్తనం విత్తిన దశ నుండి వంట కోత వరకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి మొక్కజొన్న పంటను కత్తర పురుగు బారి నుండి సంరక్షించుకోవాలి.

మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధ ృతి ఎక్కువగా ఉన్నందున రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మొక్కజొన్నను రబీలో నవంబరు నెలలో విత్తుకుంటే మంచిది. ఆలస్యంగా విత్తుకునే వంటలో పురుగు ఉధ ృతి చాలా ఎక్కువగా వుంటుంది. కంచె పంటగా లేదా అంతరపంటగా నైపయర్ గడ్డిని వేసుకుంటే ఉధ ృతి తగ్గుతుంది. విత్తనం విత్తిన వారం రోజులకు ఎకరా పొలంలో 8-10 లింగాకర్షక బుట్టలు అమర్చి పురుగు కద ృతి గమనించాలి. వేపనూనె 11500 విజయం) 5 మి.లీ. లీటరు నీటికి చొప్పున విచికారీ చేస్తే తొలి దశలో తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చు.ప్రతి 2-3 రోజులకు పొలాన్ని పరికిరించి, గుడ్లు, లద్దెపురుగుల సమూహాలను ఏరి నాశనం చేయాలి.

**జీవ నియంత్రణ పద్ధతులు:**

విత్తన 7-8 రోజులకు ట్రైకోగ్రామా జదనికలను (ఎకరానికి 30,000 గుర్తు చొప్పున) ట్రైకో కార్డుల ద్వారా పొలంలో వదలాలి'టెలినమస్' వంటి గుడ్డు పరాన జీవులను కూడా పొలాల్లో వదలవచ్చు.

సహజ మిత్రులైన కాక్సినెబ్లడ్ బీటిల్స్ ద్వారా ఉద్నతిని తగ్గించవచ్చు.

మూడవ దశ లద్దె పురుగులు ఆకర్షించడానికి విషపు ఎరలను సాయంత్రం వేళలో పొలంలో అక్కడక్కడ ఉంచాలి,విషపు ఎర తయారీకి 10 కిలోల తవుడుకు 2 కిలోల బెల్లం కలిపి రాత్రంతా పులియబెట్టి, ఉదయం వేళ 500మి. మోనోక్రోటోఫాస్ లేదా 300 గ్రా. థయోడికార్న్ మందును కలిపి పొలంలో ఉంచాలి.

**రసాయన మందులతో నివారణ...**





తొలిదశలో పురుగు నివారణకు క్లోరిఫైరిఫాస్ 20% సి.సి. 2.5 మి.లీ / నీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.ఉద ృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఈమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి 80 గ్రా మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.విత్తిన 40-45 రోజులు దశలో స్పైనోసాడ్ 40% ఎస్.సి. 60 మి.లీ. మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పురుగు ఉదతీ తీవ్రంగా ఉన్నప్పుడులాంబ్డావైహాలోత్రినే 20% ఇసి 200 మి.లీ. ముందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. మందులు పిచికారీ చేసేటప్పుడు మొక్కకొన్న మొవ్వ సుడులు బాగా తడిసేలా పిచికారీ చేయాలి.

మరింత సూచనలు, సలహాలకు సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని లేదా వ్యవసాయ అధికారిని సంప్రదించ వలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఏవోలతో పాటు ఏఈఓ సుధారాణి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది మహేంద్ర స్వర?లత పలువురు రైతులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరుల సంక్షేమానికి రూ.150 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ..







## మరిన్ని సంక్షేమ అభివృద్ధి పధకాలను అందజేస్తున్న కూటమి ప్రభుత్వం..,

## గ్రాండ్ సెమి క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు, చీఫ్ బ్యూరో డిసెంబరు 21 పల్లె వెలుగు** నూజివీడు పట్టణంలో నెహ్రూ కాలనీలో స్థానిక నాయకులు బి, ఇళయరాజా, బి,రమేష్,బి, ప్రసన్నకుమార్ సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాండ్ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత మంత్రివర్యులకు నెహ్రూ కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి క్రిస్టమస్ కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రిస్టమస్ బహుమతులను, నూతన వస్త్రాలను వృద్ధులకు పేదలకు ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా క్రిస్టియన్ సోదరుల అభివృద్ధి, సంక్షేమానికి రూ.150 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించి, క్రైస్తవుల సంక్షేమానికి జెరుసలేము యాత్రకు, విదేశీ విద్యను అభ్యసించడానికి నిధులు కేటాయించిందన్నారు. వాటిని క్రైస్తవ క సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందుకు అవసరమైన తన వంతు సహాయ సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. గతంలో 255 క్రైస్తవ మందిరాలకు బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం కూడా మాదే అన్నారు గతంలో క్రిస్టియన్ సోదరులకు అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఇచ్చింది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని తెలిపారు

ఏసుప్రభు ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,

ఆయురారోగ్యాలతో, సంతోషాలతో జీవించాలని ప్రార్థించానన్నారు. ఏసుప్రభు ఆశీస్సులు అందరిపై ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి వెలుగులు నింపాలని విజయాలు సిద్ధించాలని ప్రభువును ప్రార్థించానన్నారు.ఆకాంక్షించానన్నారు.

కార్యక్రమంలో నాయకులు తెలుగుదేశం, కూటమి నాయకులు చర్చి ఫాదర్లు సిస్టర్స్, చర్చి, పెద్దలు ఇళయరాజా, రమేష్,ప్రసన్న కుమార్, రఘు, గణేష్, ఎన్, నాగేశ్వరరావు,రాజన్ భాస్కో, తదితరులు పాల్గొన్నారు.

# మురళీ కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన : మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 21 పల్లె వెలుగు** చాగలమర్రి మండలం, డి. కొత్తపల్లి గ్రామానికి చెందిన మురళి కృష? రెడ్డి తండ్రి రామ వీర రెడ్డి వారం రోజుల కిందట అనారోగ్య కారణంతో మరణించారు.. విషయం తెలుసుకున్న మన మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి వారి గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు చాగలమర్రి ఎంపీపీ వీరభద్రుడు వైకాపా నాయకుడు కుమార్ రెడ్డి వైకాపా నాయకులు, కార్యకర్తలు గంగుల అభిమానులు పాల్గొన్నారు

# టిడిపి నాయకుడి మృతి పట్ల సంతాపం



**పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్ :** చాగలమర్రి గ్రామంలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కశినేని ఓబులేసు తండ్రి ప్రకాశం అనారోగ్యంతో మరణించడంతో ఆయన మృతదేహానికి తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు , టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సల్లా నాగరాజు మాట్లాడుతూ ఈయన మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని వారి ఆత్మ శాంతించాలని ఆ భగవంతున్ని వేడుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు భూమా కుటుంబం , తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మహబూబ్ బాషా, టైలర్ చోటు, బాల దస్తగిరి, నాగేంద్ర, పీరయ్య, లాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ విద్యార్థి అదృశ్యంపై మంత్రి సవిత ఆగ్రహం

**అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 21 పల్లె వెలుగు** సత్యసాయి జిల్లా కదిరి బీసీ హాస్టల్ లో పదో తరగతి చదువుతున్న పాల్తే జగదీష్ నాయక్ అదృశ్యం కావడంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం చేశారు. తక్షణమే విద్యార్థిని వెతికి పట్టుకోవాలని పోలీసులను మంత్రి ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కదిరి నియోజక వర్గం తనకల్లు మండలం రత్న నాయక్ తండాకు చెందిన పాల్తే జగదీష్ నాయక్ కదిరి బీసీ హాస్టల్ లో పదో తరగతి చదువుతున్నాడన్నారు. శుక్రవారం రాత్రి హైదరాబాద్ లో ఉన్న తన అమ్మమ్మతో జగదీష్ ఫోన్లో మాట్లాడాడన్నారు. హాస్టల్ లో చదవడం ఇష్టం లేదని, ఆమె దగ్గకు వచ్చేస్తానని తెలిపాడన్నారు. శుక్రవారం రాత్రి వరకు తోటి విద్యార్థులతో కలిసి ఉన్న జగదీశ్ ...శనివారం ఉదయం లేచి చూసేసరికి కనిపించడంలేదని తోటి విద్యార్థులు తెలిపారన్నారు. ఇదే విషయమై వెంటనే విద్యార్థి తల్లి యశోదమ్మకు హాస్టల్ సిబ్బంది తెలిపారన్నారు. అదే సమయంలో హైదరాబాద్ లో ఉన్న విద్యార్థి అమ్మమ్మకు కూడా ఫోన్ చేసి తెలిపామన్నారు. తన మనవడు ఇంటికి రాగానే ఫోన్ చేసి చెబుతానని ఆమె తెలిపారన్నారు. విద్యార్థి తల్లి యశోదమ్మతో హాస్టల్ సిబ్బందిని, పోలీసులను కూడా హైదరాబాద్ వెళ్లాలని ఆదేశించామన్నారు. విద్యార్థి ఆచూకీ కోసం బంధువుల ఇళ్లలోనూ వెతకాలని పోలీసులకు తెలిపామన్నారు. విద్యార్థి అదృశ్యంపై పోలీసులు ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, త్వరగానే విద్యార్థి ఆచూకీ కనుగ్గొంటామని మంత్రి తెలిపారు.



విద్యార్థుల కదలికలపై కన్నేసి ఉంచాలని చెప్పినా కదిరి బీసీ హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సవిత



**అనంతపురం చీఫ్ బ్యూరో డిసెంబర్ 21 పల్లె వెలుగు** శ్రీ సత్య సాయి జిల్లా. పుట్టపర్తి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవిత ,హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి జిల్లా కలెక్టర్ చేతన్ జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామి దాసు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి సవిత ఎంపీ పార్థసారథి కలెక్టర్ చేతన్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం హర్షనీయమని ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25 క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని లోక రక్షకుడు క్రీస్తు జననం అందరికీ శుభ దినమని అన్నారు. క్రీస్తు చెప్పిన మాటలు మానవాళికి అందరికీ మార్గదర్శకమన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు అందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటెల స్వామి దాసు ప్రసంగించారు. అనంతరం క్రైస్తవ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు



# శ్రీ మద్దిలేటీ స్వామి ఆదాయం 4లక్షల3 వేల 115 రూపాయలు ఆదాయం.



**బేతంచెర్ల డిసెంబర్ 21పల్లె వెలుగు .** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ మద్దిలేటీ స్వామి, శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మ వార్లను అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి, వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు.వివిధ రూపేణా, 4 లక్షల 3 వేల 115 రుపాయలు ఈ శనివారం శ్రీ మద్దిలేటీ స్వామికి ఆదాయం వచ్చిందని ఉప కమిషనర్ మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు తెలిపారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు-:




**పాములపాడు డిసెంబర్ 21 పల్లె వెలుగు .** మండల కేంద్రమైన పాములపాడు లో వైఎస్ఆర్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల వైయస్సార్ పార్టీ నాయకులు కేకు కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఉచితంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జూపాడు బంగ్లాలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన వైసీపీ నాయకులు



**జూపాడుబంగ్లా డిసెంబర్ 21పల్లె వెలుగు** జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని సొంత మార్కెట్ దగ్గర డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ వైసిపి నాయకులు జడ్పీటీసీ పోచ జగదీశ్వర్ రెడ్డి , వైస్ ఎంపీపీ కృషా?రెడ్డి లింగాపురం గ్రామ సర్పంచ్ నాగార్జున రెడ్డి , తిరుమలేశ్వర రెడ్డి వైసీపీ నాయకులు మాట్లాడుతూ

చరిత్రలో ఎవరు చెయ్యని విధంగా సుపరిపాలన అందించిన ఘనత కేవలం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజలు జీవితాల్లో వెలుగు నింపి వారి మార్పులకు నాంది పలికారని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో వైయస్ జగన్ ప్రస్తావన వచ్చిందంటే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారని ఎంతోమందికి ఆదర్శప్రాయుడుగా నిలిచారని ఆయనను కొనియాడారు .ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మండ్లెం మాజీ సర్పంచ్ రమణ , పోతులపాడు గోపాల్ రెడ్డి , వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం...



**వెలుగోడు డిసెంబర్ 21 పల్లె వెలుగు:** గౌరవనీయులైన శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వెలుగోడు పట్టణంలోని 114 బూతు నందు సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించిన తెదేపా నాయకులు టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్, బూత్ కన్వీనర్ బంకు శీను, రహంతుల్లా, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు........

# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన జాతీయ గణిత దినోత్సవపు వేడుకలు.

**నంద్యాల ప్రతినిధి డిసెంబర్ 22 (పల్లె వెలుగు)**
స్థానిక నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో డిసెంబర్ 21వ తేదీన అనగా శనివారం ముందస్తుగా జాతీయ గణిత దినోత్సవమును ఘనంగా జరుపుకోవాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ సార్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మేడం మరియు అపుస్మా కి ట్రెజరరీ మరియు కృష? పబ్లిక్ స్కూల్ కొత్తపల్లి కరస్పాండెంట్ గా గత 25 సంవత్సరాలుగా తక్కువ ఫీజులతో పిల్లలకు విద్యను అందిస్తున్న వ్యక్తి శ్రీ గంధం. వెంకటరమణయ్య గౌడ్ గారు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రసిద్ధి చెందిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన అపర మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఈరోడ్ లో జన్మించారు కఠిన పేదరికం అనుభవించిన ఆయన ఏనాడు లెక్కల్ని మాత్రం వదల్లేదు ప్రతిక్షణం వాటిని ఆలోచిస్తూ వాటిని చేయిస్తూ అవి జీవితం గలుచుకున్నారు ఆయన ఆలోచనలు చేసిన లెక్కలు వేసిన ఫార్ములాలు అన్ని ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాయి అందుకే గణితశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటున్నాము. ఆయన మ్యాథ్స్ జీనియస్ గా కూడా పేరు పొందారు అని తెలియజేస్తూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు మరియు గణిత మేధావులు అందరికీ ఘనత దినోత్సవపు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమ గంధం వెంకట రమణయ్య గౌడ్ ని పాఠశాల సీనియర్ గణిత ఉపాధ్యాయుడైన లక్ష్మీనారాయణ సార్ కి మరియు గణిత ఉపాధ్యాయులైన అజీజ్ శాంతి శేఖర్ , అంజనాదేవి , పావనీలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు గణితమునకు సంబంధించిన అనేక అంశాలను తమదైన శైలిలో ప్రాజెక్టు రూపంలో తయారుచేసి ముఖ్య అతిథులను తల్లిదండ్రులను అందరిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్



మరియు ప్రిన్సిపల్ మాధవీలత మేడం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పేద విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 21. పల్లె వెలుగు** ):నంద్యాల పరిధిలోని పరివర్తన లైఫ్ సెంటర్ లో జననేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పేద విద్యార్థుల మధ్యలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే బాల నాయక్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యన జరుపుకోవడం చాలా సంతోషంగా రంగా ఉంది అని తెలియజేశారు. మన ప్రియతమ నేత రైతు బిడ్డ రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటూ పేద. మధ్యతరగతి. అన్ని వర్గాలకు అహర్నిశలు కృషి చేస్తూ తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటున్న ఏకైక వ్యక్తి మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసూర్తిగా కోరుకుంటున్నాం. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే బాల నాయక్. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ద్యానంతో మానసిక ఆనందం,ఆరోగ్యం మన సొంతం

### ఆహార నియమాలు పాటించడం ద్వారా సంపూర? ఆరోగ్యం బిక్షమయ్య గురూజీ

**మహానంది డిసెంబర్ 21పల్లె వెలుగు**
ధ్యానంతో ప్రతిక్షణం ఆనందాన్ని పొందవచ్చని,మానసిక ఆనందం,ఆరోగ్యం కూడా మన సొంతం చేసుకోవచ్చని సత్యసాయి ధ్యాన మండలి నిర్వాహకులు బిక్షమయ్య గురూజీ పేర్కొన్నారు.మహానంది క్షేత్రం సమీపంలోని సత్యసాయి ధ్యాన యోగ శిక్షణ మండపంలో 8వ రోజు శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన అభ్యాసకులు గురువులకు శిక్షణ కార్యక్రమాలు ఈ ధ్యాన మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బిక్షమయ్య గురూజీ మాట్లాడుతూ ధ్యానం చేయడం వలన ఆరోగ్యంతో పాటు ఒత్తిళ్లు,అలసట తొలగి మానసిక ఆనందం పొంది,అధిక బరువు సమస్య కూడా తొలగిపోతుంది అని అన్నారు.ఆహార నియమాలు పాటించడం ద్వారా సంపూర? ఆరోగ్యం పొందవచ్చని అన్నారు.పూర్వం ఎఙీశీషులు మునులు కూడా ప్రకృతి ఇచ్చిన సహజ సంపదను ఆహారాన్ని తీసుకొనడం ద్వారా సంపూర? ఆరోగ్యాన్ని పొందగలిగారు అని అన్నారు.డాక్టర్ గెలివి సహదేవుడు తనదైన శైలిలో కవితలు పద్యాలు మంచి కథలతో మనసు ప్రశాంతంగా ఎలా ఉంచుకోవచ్చు అని వివరించారు.రామకృష? విద్యాసంస్థల అధినేత గడ్డం రామకృషా?రెడ్డి మాట్లాడుతూ పూర్వం భారతదేశాన్ని పరిపాలించిన మతపరమైన రాజులు మనల్ని ఎలా



పరిపాలించారు,ప్రజల్ని ఎన్ని ఇబ్బందులకు గురిచేశారు అనే విషయాలు వివరించి అందరూ ఆలోచించే విధంగా చేశారు.అంతేకాకుండా ధ్యానంతో మానసిక ప్రశాంతతో పాటు,మనసును ఆనందంగా ఉంచుకుంటూ ఆయుష్షను కూడా పెంచుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహానంది ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి,ధ్యానమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగోడులో ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ 52వ జన్మదిన వేడుకలు



**వెలుగోడు డిసెంబర్ 21 పల్లె వెలుగు** వెలుగోడు పట్టణంలోని వైకాపా కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా శిల్ప భువనేశ్వర్ రెడ్డి గారు కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శిల్ప భువనేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయము ఇలా అన్ని రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో, ప్రజలను సంక్షేమ బాటలో, మహిళలను సాధికారత దిశగా నడిపించి, రైతన్నలను నిజమైన అన్నదాతలుగా నిలబెట్టి, గ్రామ స్వరాజ్యాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించిన ఘనత వై.యస్.జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని, గెలుపోటములతో సంభందం లేకుండా, నిత్యం ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే జననేత జగనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో కలకాలం ఉండాలని ఆయన కోరారు వైకాపా నాయకులు కార్యకర్తలు శిల్ప అభిమానులు పాల్గొన్నారు

# రెవిన్యూ సదస్సులలో వచ్చిన వినతులను సత్వరం పరిష్కరించాలి ఆర్డీవో చల్లా విశ్వనాథం



**మహానంది డిసెంబర్ 21 పల్లె వెలుగు –** రెవిన్యూ సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నంద్యాల రెవిన్యూ డివిజన్ అధికారి చల్లా విశ్వనాథం పేర్కొన్నారు.శనివారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో తహసిల్దార్ పి.రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రెవెన్యూ సదస్సుల ప్రాముఖ్యత వివరించారు.ఆయన మాట్లాడుతూ రైతులు భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు.అధికారులు రైతుల నుంచి వచ్చిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు,రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకట సుబ్బారావు,మాజీ సర్పంచ్ నరాల జయచంద్ర రెడ్డి,టిడిపి నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### గుండెపోటుతో మరణించిన గుండాలనట్టు శావన్న నాయక్ కుటుంబాన్ని ఓదార్చి, 5వేలు ఆర్థిక సహకారం చేసిన సమాజ సేవకుడు నాగేశ్వరరావు -:

**పాములపాడు డిసెంబర్ 21 పల్లె వెలుగు**
మండలంలోని, వేంపెంట గ్రామపంచాయతీ మజరా గుండాలనట్టు గ్రామానికి చెందిన 14వ వార్డ్ మెంబర్ %�¤% టిడిపి కార్యకర్త నేనావత్. హరినాయక్ తండ్రి నేనావత్. శావన్న నాయక్ ఈరోజు ఉదయం గుండెపోటుతో చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న అంతర్జాతీయ సమాజ సేవకుడు %�¤% తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ టేకూరి.సింగపూరు నాగేశ్వరావు ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించడం జరిగింది. అనంతరం వేంపెంట డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు శావన్న నాయక్ కుటుంబాన్ని ఓదార్చి, ఆయన కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రాజేష్, నాగేశ్వరావు నాయక్, చాకలి ప్రసాద్, నాగరాజు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### బసవతారకం హాస్పిటల్ బృందంతో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ...

**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ..పల్లె వెలుగు సిరివెళ్ల. డిసెంబర్ 21.**
సిరివెళ్ల మండలం రాజనగరం గ్రామంలో తానా అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్ ఆధ్వర్యంలో బసవతారకం హాస్పిటల్ బృందంతో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ...

ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ఈ క్యాన్సర్ మెడికల్ క్యాంపు ఈ ఏరియాలో మొట్టమొదటిసారిగా పెట్టడం జరిగిందనీ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల కోసం అని చెప్పి ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసిన తానా అధ్యక్షుడు శృంగారపు నిరంజన్ కి ధన్యవాదాలు తెలియజేశారు...

నేను ఎలక్షన్లో క్యాంపెనింగ్ తిరిగేటప్పుడు ప్రతి ఒక ఇంటికి వెళ్లడం జరిగింది అక్కడ ఎవరో ఒకరు హెల్త్ ప్రాబ్లం తో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు గ్రామస్థాయిలో కూడా ఇలాంటి మంచి మెడికల్ క్యాంపు పెట్టి ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది...

గతంలో నేను మినిస్టర్ గా ఉన్నప్పుడు మోకాళ్ళ నొప్పులకు ఫ్రీగా వైద్యం చేపించుకోవడానికి వేల మందికి లెటర్లు ఇవ్వడం జరిగింది...

ఇప్పటి కాలంలో చిన్న వయసు వారికే మోకాళ్ళ నొప్పులు జబ్బులు రావడానికి కారణం ముఖ్య ఉద్దేశం మనం త్రాగే నీరు మనం తినే ఫుడ్ వాళ్ళ వస్తున్నాయి అప్పట్లో చాలా వరకు మంచి ఫుడ్ మంచి నీరు తీసుకునే వాళ్ళు కనుక ఇప్పటి ఈ ఊరిలో చాలా మంది పెద్ద వయసు వారు కనపడుతున్నారు...

అందుకోసమని చంద్రబాబు నాయుడు కూడా ఆర్గానిక్ పంటలనే పండించాలని నిర?యం తీసుకున్నారు ఆర్గానిక్ వస్తువులతో పండించే పంటలకు సిటీలో మంచి డిమాండ్ ఉంది...

బసవతారకం క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ను నేను చెక్ చేయడం జరిగింది మనకు క్యాన్సర్ ఉందా లేదా అనేది చెక్ చేసిన కొద్ది నిమిషాలలోనే తెలియజేయడం జరుగుతుంది ఒకవేళ ఏమైనా క్యాన్సర్ సూచనలు ఉంటే వెంటనే హైదరాబాద్ బసవతారకం హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ కింద ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుంది....

ఈ క్యాన్సర్ స్క్రానింగ్ ముఖ్యంగా మహిళలు 30 సంవత్సరాలు దాటిన వారు చెక్ చేపించుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను మనందరి కోసం ఇక్కడ ఈ మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసారు ప్రతి ఒక్కరూ దీన్ని ఉపయోగించుకోవాలని కోరుకుంటున్న...

వచ్చే తరాల వారికి ఈ క్యాన్సర్ జబ్బు లేకుండా చూసుకోవాడానికి ఏమి చేయాలనేది కూడా నేను ఆలోచిస్తున్నాను కచ్చితంగా ఈ క్యాన్సర్ నిర్మూలనకు పోరాడుతానని చెప్తున్నాను అని వారు తెలిపారు



# టిడిపి నాయకుడి మృతి బాధాకరం..

### నంద్యాల పార్లమెంట్ స్పోప్ పర్సన్ సల్ల నాగరాజు యాదవ్

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 21 పల్లె వెలుగు** ఈ దేశం పార్టీ నాయకుడు కాశినేని ప్రకాశం ఆరోగ్యంతో మరణించడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ స్పోక్ పర్సన్ సల్ల నాగరాజు యాదవ్ , టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకుడు గుత్తి నరసింహుడు అన్నారు. శనివారం మృతి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కసినేని ఓబులేష్ తండ్రి ప్రకాశం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రకాశం మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు భూమా కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మహబూబ్ బాషా, టైలర్ చోటు, బాల దస్తగిరి, నాగేంద్ర పీరయ్య, లాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.



Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105,
Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు

## తెలుగు గంగ ప్రాజెక్టు సాగునీటి సంఘం జిల్లా చైర్మన్ చెన్నా రెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి.

**శిరివెళ్ల ప్రతినిధి :-డిసెంబర్ 22 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి రైతన్నలకు తెలుగంగ ఆయకట్టు కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే తమ ధ్యేయమని శనివారం నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘం జిల్లా చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గంగవరం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా పరిధిలోని తెలుగుగంగ ఉపకాలువలు గల ఆయా గ్రామాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ఇతర కమిటీ సభ్యులు, రైతులు తనను జిల్లా చైర్మన్ గా ఎన్నుకోవడం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ కుటుంబం సుమారు 50 సంవత్సరాలకు పైగా భూమా కుటుంబానికి విధేయతగా ఉన్నామని సర్పంచుగా ఎంపీటీసీలుగా నీటి సంఘం ప్రెసిడెంట్ గా ఉప సర్పంచ్ గా ప్రజల ఆదరాభిమానాలతో ఎన్నికవుతూ వస్తున్నామని అన్నారు. నేడు ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్, భూమా విఖ్యాత్ రెడ్డిల సహాయ సహకారంతో తెలుగుగంగ సాగునీటి సంఘం జిల్లా చైర్మన్ గా ఎన్నిక అవడం జరిగిందన్నారు. ఆయకట్టు కాలువలు ఉప కాలువల లైనింగ్ వర్క్ ఆయకట్టు రహదారులు అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని సాగునీటి సంఘం చైర్మన్



చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం చెరువు చైర్మన్ చెన్నారెడ్డి గారి జనార్దన్ రెడ్డి మాజీ ఎంపీపీ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప, డిసి ప్రెసిడెంట్ అశోక్ కుమార్ రెడ్డి చెన్నూరు నీటి సంఘం వైస్ చైర్మన్ బండారు నాగేశ్వరరావు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేసిన చైర్మన్ సుధాకర్ రెడ్డి.



**నందికొట్కూర్ డిసెంబర్ పల్లె వెలుగు** నందికొట్కూరు పట్టణంలో శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ ఎస్ బేబీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కార్మికులకు నూతన దుస్తులను అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోనే స్వఛతే అభివృద్ధి విషయంలో మున్సిపల్ కార్మికుల యొక్క శ్రమ ఎంతో ఉందని వారందరిని ప్రోత్సహించడం తమ బాధ్యతని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ భాస్కర్ రెడ్డి,మందాడి వాణి,చాంద్ బాషా, రాహుఫ్, టిడిపి నాయకులు మందడి రవీంద్రారెడ్డి మరియు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి.

### తహసిల్దార్ బి.శ్రీనివాసులు.



**నందికొట్కూరు డిసెంబర్ 21పల్లె వెలుగు** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల భూ వివాదాల, సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుల్లో రైతుల నుంచి స్వీకరించిన పలు సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని తహశిల్దార్ బి.శ్రీనివాసులు తెలియజేశారు. శనివారం మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో మండల తహసిల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందరరేగా తహసిల్దార్ బి శ్రీనివాసులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలపై అర్జీ ల రూపంలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ వీఆర్వోస్ ఆనంద్,మనోహర్ గౌడ్,నరసింహులు,వెంకటేశ్వర్లు,స్వామన్న, మరియు విలేజ్ సర్వేయర్ రాజశేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.



## పాలకొల్లు ఏరియా హాస్పిటల్ జూనియర్ అసిస్టెంట్ కుంచె మురళి వెంకట తులసీదర్ రూ.62 లక్షలు ప్రభుత్వ నిధులు దుర్వినియోగం, చెక్కుల ఫోర్జరీ కేసులో అరెస్ట్..

**ప్రభుత్వ నిధులు అవక తవకలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు, చర్యలు తీవ్రంగా ఉంటాయని ..**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**భీమవరం చీఫ్ బ్యూరో డిసెంబర్ 21, పల్లె వెలుగు** ప్రభుత్వ నిధులు దుర్వినియోగానికి పాల్పడితే క్రిమినల్ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు.

పాలకొల్లు ఏరియా హాస్పిటల్లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కుంచె మురళి వెంకట తులసీదర్ ను ప్రభుత్వ నిధులు దుర్వినియోగం, చెక్కుల ఫోర్జరీ కేసులో అరెస్టుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శనివారం కుంచె మురళి వెంకట తులసీదర్ సన్/ఆఫ్. కుంచె మోహన్ రావు ను పాలకొల్లు పిఎస్ సిబ్బంది సిఐ కె.రజనీ కుమార్ ఆధ్వర్యంలో ఎల్.ఆర్ పేట ఇంటి వద్ద ఈరోజు ఉదయం 11.30 గంటలకు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు స్పష్టం చేశారు. పాలకొల్లు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఓ.రవికుమార్ లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహించి సుమారు రూ.62 లక్షల వరకు నిధులను దుర్వినియోగం చేసినట్లు దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు.

ఇతను ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్ గా పాలకొల్లు ఏరియా హాస్పిటల్ నందు పని చేస్తూ హాస్పిటల్ కు సంబంధించిన మూడు అకౌంట్స్ వైయస్సార్ ఆరోగ్య శ్రీ పేషెంట్ కేర్ అకౌంట్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డెవలప్మెంట్ సొసైటీ అకౌంట్ మరియు పి.ఎఫ్.ఎం.ఎస్ అకౌంట్ లు ఇతను జులై 2021 నుండి ఇప్పటి వరకు నిర్వహిస్తున్నాడు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డెవలప్మెంట్ సొసైటీ అకౌంట్ ను పరిశీలించగా ఆ అకౌంట్ డీటెయిల్స్ స్టేట్మెంట్ ను బట్టి సుమారు రూ.36 వేలు చెక్ ల పైనా సంతకాలను ఫోర్జరీ చేసి వేరే వ్యక్తుల పేర్ల తో చెక్ ద్వారా బ్యాంకు నుండి డ్రా చేసుకొని తన సొంతానికి వాడుకోవడం జరిగింది.



అలాగే పి ఎఫ్ ఎం ఎస్ అకౌంట్ యొక్క స్టేట్మెంట్ పరిశీలించగా సుమారుగా రూ.3,37,000/- లు తనకు తానుగా తన పేరు మీద కుంచె మురళి వెంకట తులసీదర్ మీద 5 బిల్స్, వేరే వారి పేరు మీద గంటా హేమంత శ్రీనివాస్ పేరున 4 బిల్స్ తయారు చేసుకొని ట్రాన్సక్షన్ చేసుకోవడం జరిగింది. ఏప్రిల్ 2024 నుండి అక్టోబర్ 14, 2024 వరకు మూడు అకౌంట్స్ నుండి సుమారుగా 16 లక్షల రూపాయలు 45 చెక్ ల పై ఫోర్జరీ సంతకాలతో బ్యాంకు నుండి డ్రా చేసుకొని తన సొంతానికి వాడుకున్నాడు అని తెలిసింది. లోతైన విచారణ చేయగా పూర్వపు సూపరింటెండెంట్ డాక్టర్ జి.ప్రభాకరరావు సమయములో 7 చెక్ బుక్స్ లను సూపరింటెండెంట్ సంతకములు ఫోర్జరీ చేసి బ్యాంకు నుండి తెచ్చుకొని సూపరింటెండెంట్ కు తెలియకుండా తన వద్దే అనధికారికం గా ఉంచుకున్నట్లు కుంచె మురళి స్వయంగా ఒప్పుకోవడం జరిగింది.

ఇదే విధంగా 2022-2023, 2023-2024 ఆర్థిక సంవత్సరాలలో కూడా సుమారుగా 46 లక్షల రూపాయల వరకు మెడికల్ పూర్వపు సూపరింటెండెంట్ డాక్టర్ జి.ప్రభాకర రావు సంతకాలు ఫోర్జరీ చేసి చెక్ ల ద్వారా డబ్బులు డ్రా చేసి తన సొంతానికి వాడుకున్నట్లు విచారణలో తేలింది. 2022 సంవత్సరం నుండి అక్టోబర్ 14, 2024 వరకు మూడు అకౌంట్ ల ద్వారా సుమారు 62 లక్షల రూపాయలు సంతకాలు ఫోర్జరీ చేసి డ్రా చేసి వాడుకున్నాడని విచారణ రుజువైన మీదట అరెస్టుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## కొత్త ట్రాఫిక్ రూల్స్ ఇవే.

రెడ్ లైట్ ఉల్లంఘన
- మునుపటి జరిమానా: రూ.100
- ప్రస్తుత జరిమానా: రూ.500

అథారిటీ ఆదేశాలను ధిక్కరించడం
- మునుపటి జరిమానా: రూ.500
- ప్రస్తుత జరిమానా: రూ.2,000

లైసెన్స్ లేకుండా డ్రైవింగ్
- మునుపటి జరిమానా: రూ.500
- ప్రస్తుత జరిమానా: రూ.5,000

అతివేగం
- మునుపటి జరిమానా: రూ.400
- ప్రస్తుత జరిమానా: రూ.1000

ప్రమాదకరమైన డ్రైవింగ్
- మునుపటి జరిమానా: రూ.1000
- ప్రస్తుత జరిమానా: రూ.5,000

డ్రంక్ అండ్ డ్రైవ్..
- మునుపటి జరిమానా: రూ.2000
- ప్రస్తుత జరిమానా: రూ.10,000

రేసింగ్, స్పీడింగ్
- మునుపటి జరిమానా: రూ.500
- ప్రస్తుత జరిమానా: రూ.5,000

హెల్మెట్ ధరించకపోవడం
- మునుపటి జరిమానా: రూ.100
- ప్రస్తుత జరిమానా: రూ.1000 ం మూడు నెలలకు లైసెన్స్ రద్దు

సీట్‌బెల్ట్ ధరించకపోవడం
- మునుపటి జరిమానా: రూ.100
- ప్రస్తుత జరిమానా: రూ.1000

అత్యవసర వాహనాలను అడ్డుకుంటే..
- మునుపటి జరిమానా: నిర్దిష్ట జరిమానా లేదు
- ప్రస్తుత జరిమానా: రూ.10,000

బైక్‌పై ట్రిపుల్ రైడింగ్
- ప్రస్తుత జరిమానా: రూ.1,200

ద్విచక్ర వాహనాలపై ఓవర్‌లోడ్
- మునుపటి జరిమానా: రూ.100
- ప్రస్తుత జరిమానా: రూ.2,000 ం మూడు నెలలకు లైసెన్స్ రద్దు.



## ఘనంగ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 21. పల్లె వెలుగు** నంద్యాల శ్రీ రామకృష? అటానమస్ డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో భారత దేశ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ఆచార్యులు డాక్టర్ రామకృషా?రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పి అమృత సాగర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ ఆర్ బి సి నంద్యాల జిల్లా మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అపారమైన మేధాశక్తి కలిగిన వారిని భారతదేశం యొక్క కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిన వ్యక్తి అని గణిత శిఖరాలపై అత్యున్నత స్థానాన్ని భారతదేశానికి ఇచ్చిన గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు. శ్రీ రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఉత్తర ఆర్కాట్ జిల్లాలో ఈ రోడ్డులో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించాడు 12 సంవత్సరాల వయసులోనే గణితంలో అసాధారణ ప్రతిభను కనబరిచారు. స్కూలు కళాశాల విద్యాభ్యాసాలలో సబ్జెక్టులను సరైన దృష్టిని కేంద్రీకరించకపోవడం వలన ఎఫ్ ఎ పరీక్షలు తప్పాడు. కానీ రామానుజాచారి గణిత సమస్యలను కఠినమైన అంశాలను పరిష్కరిస్తూ ఆయన చూపిన ప్రతిభను గ మనించిన ప్రొఫెసర్ సింగర వేలు మొదలియార్ క్లిష్టమైన సమస్యలను రామానుజన్ తో చర్చిస్తూ రామానుజంతో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్ లో వాటిని ప శోధిస్తూ వ్యాసాలు రాసేవారు అన్నారు.కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథిని మేమెంటో శాలువతో ఘనంగా సత్కరించారు.



ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం మజీద్ కళాశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

జాతీయ గీతం ఆలాపనతో కార్యక్రమము ముగిసింది.

## జాతీయ గీతం ఆలాపనతో కార్యక్రమము ముగిసింది.

### శాతన కోటలో బీపీటి 5204 వరి రకం పంట కోత ప్రయోగం.



**నందికొట్కూరు డిసెంబర్ 21 పల్లె వెలుగు** నందికొట్కూరు మండల పరిధిలోని శనివారం శాసనకోట గ్రామంలో నందికొట్కూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్, మండల వ్యవసాయ అధికారి షేక్షావలి ఆధ్వర్యంలో వరి రకం బిపిటి 52 0 4 పంట కొత ప్రయోగాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళి కృష?, క్రాప్ట్ ఇన్సూరెన్స్ ఏజెంట్ అజ్మతుల్లా హాజరయ్యారు. అనంతరం పంట కొత ప్రయోగంలో 5 లి 5 చదరపు మీటర్ల ఏరియాలో 21.77 కేజీలు వెయిట్ రావడం జరిగిందని, దీని ఆధారంగా ఎకరాకు 35.24 క్వింటాళ్ల వరి దిగుబడి వచ్చిందని నిర్ధారించడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వై.వి మురళి కృష? తెలిపారు. అనంతరం గ్రామీణ విత్తనోత్పత్తి పథకం లో భాగంగా వరి పంటను సందర్శించి వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎరువు మరియు పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



**నందికొట్కూరు డిసెంబర్ 21 (పల్లె వెలుగు)** పగిడ్యాల మండల కేంద్రంలో శనివారం మల్లికార్జున ఎరువులు మరియు పురుగుమందుల దుకాణ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీకృష? ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందరరేగా రికార్డులను పరిశీలించి ఎరువులు మరియు పురుగుల మందులను రైతులకు ఎంఆర్పి ధరలకే విక్రయించాలని తీసుకోబడుతుందని ఆయన డీలర్లకు హెచ్చరించారు. అనంతరము మండల వ్యవసాయ కార్యాలయం నందు సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి విజయ జ్యోతుల కుమార్ అధ్యక్షతన జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీకృష? సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అయన వ్యవసాయ అనుబంధ పథకాలకు సంబంధించిన అంశములపై మరియు రవి సీజన్ సంబంధించి పంట నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రవి పంట సాగు చేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫసల్ బీమా పథకం ఈనెల చివరివరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని , ఈ విషయాన్ని రైతులకు తెలియపరచాలని వ్యవసాయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. అకాల వర్షాలు పంట నష్టం జరిగిన సమయంలో ఫసల్ బీమా పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి రైతు దీనిని సద్వినియం చేసుకోవాలని ఆయన కోరారు.

